# పరిచయము

**1. భూభాగము, ప్రజలు.** – 15 శతాబ్దాలుగా రాజులు, ప్రవక్తలు, పితరులతో సంబంధం కలది, పవిత్రమైనది అయిన మనం గమనించబోయే ఈ కథ కొంతకాలం మనలను నిలుపుతుంది. అబ్రాహాము షెకెములో తొలిసారి తన గుడారాన్ని వేసికొన్నప్పుడు ఉన్న సహజమైన దృశ్యమే యిప్పుడు కూడా; మిగిలినదంతా మారిపోయింది. ప్రాచీన ప్రజలు, పట్టణాలు అదృశ్యమయ్యాయి లేక మరుగునపడ్డాయి; క్రొత్త జనులు, పట్టణాలు ముందుకు వచ్చి నిలిచాయి. కనాను పాలస్తీనాగా రూపొందింది, ఆ పేరు ఫిలిష్తీయుల నుండి వచ్చింది. వారి జాతీయ జీవితపు అంచెలు మారేకొలది ఏర్పరచబడిన ప్రజల పేర్లు మారుకొంటూ వచ్చాయి. హెబ్రీయులనే మొట్టమొదటి పేరు ప్రస్తుతం నిలిచి ఉంది. యాకోబు దినాలనుండి వచ్చిన ఇశ్రాయేలు అనే పేరు, రెహబాము దినాల్లో జరిగిన విభజనయందు ఉత్తర రాజ్యానికి యివ్వబడగా, యూదానుండి వచ్చిన యూదులు అనే పేరు పాత నిబంధనలోని తరువాత కాలంనుండి క్రొత్త నిబంధన కాలంవరకు కొనసాగింది. ఆరంభ దినాల్లోవలె, దేశము యిక ఏమాత్రము వేరుచేయబడి ఒంటరిగా ఉండలేదు. జీవితం పలు రూపాలుగా మారిపోయింది. అనేక క్రొత్త ప్రవాహాలు దానిలో కలిసిపోయాయి. క్రొత్తగా మార్చబడిన రాజధాని నగరమైన కైసరయలో రోమా అధిపతి తన దర్బారును నిలుపుకున్నాడు, లేక ప్రాచీన పవిత్ర పట్టణమైన యెరూషలేములో ఉంచుకొంటాడు. రోమా సైనికులు, రోమా సుంకరులు ఎక్కడ చూచినా కన్పిస్తారు. ఆధునిక ఇటలీ దేశస్థుడు లాటిన్ భాషను నేర్చుకున్నట్టే, ప్రాచీన హెబ్రీ పవిత్రమైన భాషగా పాఠశాలల్లోనే నేర్చుకోవలసివచ్చింది. స్థానికులకు అరామి భాష మామూలు భాషగాను; గ్రీకు సాహిత్యపు భాషగాను, లాటిన్ అఫీషియల్ భాషగా ఆ పరిధిలో నిలిచియుంది.

**2. పాలస్తీనాలోని అయిదు విభాగాలు.** – క్రొత్త నిబంధన కాలంలోని పాలస్తీనా అయిదు జిల్లాలుగా విభజింపబడింది, వాటిలో యొర్దానుకు మూడు పశ్చిమ దిశగాను రెండు తూర్పు దిశగాను ఉంటాయి. పశ్చిమ దిశగా ఉన్నవేవంటే, –

ఎ. **గలిలయ,** ఎక్కువగా అనాగరికులు ఇతర జనులు ఉన్నా ప్రధానంగా యూదులు ఉత్తరాన ఉండేవారు. గలిలయ సముద్రం చుట్టు పట్టణాలు, పల్లెలు అనేకాలున్నా, కపెర్నహోము ప్రధానమైన పట్టణంగా ఉండేది.

బి. **దక్షిణాన యూదయ,** సంపన్న, నాగరికులైన యూదులతో మాత్రమే కూడి ఉంటుంది. దావీదు మరియు ప్రభువైన యేసు యొక్క జన్మ స్థలం అనే విషయంలో తప్ప వేరుగా ప్రాముఖ్యత లేని బేత్లెహేము; రోమీయులకు ముఖ్య పట్టణంగా మహా

హేరోదుచే కట్టబడిన కైసరయ, చాలా దూరంగా చెదరియున్న హెబ్రీ జాతికి జాతీయ మైనదియు మత పరమైనదియునైన కుంపటి రాయివంటి యెరూషలేములనే పట్టణాలతో కూడియుంది.

సి. సమరయ, మధ్యలో, సంకరజాతి, మతంతోకూడిన జనులుండేవారు. వారు యూదులచే ద్వేషింపబడేవారు, తమ పొరుగునున్న యూదులను ద్వేషించేవారు. ప్రాచీనపు షెకెము అనబడే సుకారు, పురాతనమైన సమరయుల దేవాలయానికి స్థానమైయుండి, ఎంతో ఆసక్తిని కలిగించేది.

డి. పెరియా, దక్షణమున, ప్రధానంగా యూదా జనాభాతో కూడియుంటుంది.

ఇ. యొర్దానుకు ఉత్తర దిశన ఉన్న జిల్లాకు ఏ పేరు పెట్టబడలేదు. కొన్నిసార్లు అది దెకపొలి అని పిలువబడేది (అంటే పది పట్టణాల జిల్లాతో); కాని దెకపొలి దక్షణ భాగాన్ని మాత్రమే కలిగియుంది. అది దాదాపు పురాతన భాషాను దేశానికి సరితూగుతుంది, గనుక అది బాషాను జిల్లా అని పిలువబడవచ్చు. అది ఫిలిప్పు యొక్క ఏలుబడి ప్రదేశమైయుంది. జనాభా ఎక్కువగా అన్యజనులైయుండి, విగ్రహారాధన జరిగిస్తుండేవారు. ప్రభువైన యేసు యొక్క పరిచర్య ఈ అయిదు జిల్లాలకు విస్తరించ బడింది, అయితే శ్రద్ధ చూపిన కేంద్రాలు ప్రధానంగా యూదయ గలిలయలు మాత్రమే.

**3. పాలస్తీనా యొక్క ఏలికలు. – ఎ. రోమా చక్రవర్తులు.** – రోమా చక్రవర్తులకు లోబడియున్న స్థానిక ఏలికలచే పాలస్తీనా పరిపాలింపబడింది. క్రీస్తు కాలంలోని కైసరు ఔగస్తు అని పిలువబడిన ఆక్టేవియస్ (క్రీ.పూ. 31నుండి క్రీ.శ. 14వరకు), మరియు తిబెరియ (క్రీ.శ. 14–37) అనేవారు. క్రొత్త నిబంధన చరిత్రలో ప్రముఖులైయున్న తరువాత చక్రవర్తులు: క్లౌదియ (క్రీ.శ. 41–54), నీరో (క్రీ.శ. 54–68), వెస్పేసియన్ (క్రీ.శ. 69–79) అనేవారు.

**బి. స్థానికపు ఏలికలు.** – స్థానిక రాజకీయాలు ఈ విధంగా సంగ్రహించవచ్చు: (1) మహా హేరోదు రాజ్యం. సామంతుడైనా, వారసత్వంగా మహా హేరోదు ఈ అయిదు జిల్లాలను క్రీ.పూ. 4వరకు,[1] మరణంవరకు ఏలాడు (2) టెట్రార్కీ (Government of Four), క్రీ.పూ. 4–క్రీ.శ 41. హేరోదు రాజ్యము తన ముగ్గురు కుమారుల మధ్య విభాగింపబడింది. అర్కెలా (మత్తయి 2:22) యూదయ సమరయులను పొందాడు. క్రీ.శ.6లో అతడు చక్రవర్తి యొక్క మన్ననలను కోల్పోయాడు. అతని రాజ్యము చక్రవర్తియొక్క గవర్నరుల క్రింద ఉంచబడింది, అట్టివారిలో పొంతువాడైన పిలాతు ఆరవవాడు. అంతిప (టెట్రార్క్ అయిన హేరోదు, మత్తయి 14:3) గలిలయకు, పెరియాకు వారసుడయ్యాడు. ఫిలిప్పు (లూకా 3:1) బాషాను జిల్లాకు టెట్రార్క్ అయ్యాడు. లూకా 3:1లో నాల్గవ టెట్రార్కీ ప్రస్తావించబడింది. లిశానియస్ అనేవాడు హేరోదు కుటుంబికుడే. మహా హేరోదుయొక్క భూభాగానికి వెలుపట అబిలిని ఉండిపోయింది. (3) హేరోదు అగ్రిప్ప I., యొక్క రాజ్యము క్రీ.శ. 41–44.[2] హేరోదు అగ్రిప్ప (అపో. 12:1–23) మహా హేరోదు యొక్క మనమడు. చక్రవర్తియైన కాలిగుల యొక్క దయవలన అబిలినితో కలిపి పాలస్తీనా అంతా అతని ఏలుబడి క్రింద ఏకం చేయబడింది; గనుక రాజైన సొలొమోను తరువాత ఏలుబడి చేసిన యూదా రాజులందరికంటె విశాలమైన భూభాగాన్ని

అతడు ఏలాడు. (4) రాజైన అగ్రిప్ప II., క్రీ.శ.44–66.[3] హేరోదు అగ్రిప్ప మరణించినప్పుడు, క్రొత్త విభజన చేయబడింది. హేరోదు అగ్రిప్ప II. (అపొ. 26:2), ఫిలిప్పు, లిశానియస్ అనే యిద్దరి పాత టెట్రార్కీ యితనికి యివ్వబడ్డాయి. క్రీ.శ.70లో యెరూషలేము నాశనం చేయబడి యూదుల రాజ్యం అంతరించేవరకు అతడు ఆ రాజ్యాన్ని ఏలాడు. మర్యాద కొరకే అతడు "అగ్రిప్ప రాజా" అని సంబోధింపబడ్డాడు. పాలస్తీనాలోని మిగిలిన రాష్ట్రాలు గవర్నరుల క్రింద ఉంచబడ్డాయి–పొంతి పిలాతు కాలంలో జరిగినట్టు క్రొత్త నిబంధనలో అలా పిలువబడినవారు ఫేలిక్స్, క్రీ.శ. 53–60 (అపొ. 23, 24), ఫేస్తు, క్రీ.శ. 60–62 (అపొ. 24–26).

సూచనలు

[1]క్రీస్తు జననంనుండి కాలం లెక్కించడమనేది నాల్గవ శతాబ్దంనుండి వాడుకలోనికి వచ్చింది. (Dionysius Exiguus) అనే సన్యాసి డేటును లెక్కించడంలో నాల్గు సంవత్సరాలు తప్పుగా లెక్కించాడు. క్రీస్తు జన్మించిన సంవత్సరంలోపే హేరోదు యొక్క మరణం సంభవించియుండవచ్చు. [2] హేరోదు అగ్రిప్ప I పాలస్తీనాకు ఈశాన్య దిక్కున ఉన్న ప్రాంతాలను పాలస్తీనా యొక్క రాజ్యముగా పొందినప్పుడు రాజు అనే బిరుదును పొందాడు. క్రీ.శ 39లో తన రాజ్యానికి గలిలయ పెరియా చేర్చబడ్డాయి. క్రీ.శ.41లో అతనికి యూదయ, సమరయులు యివ్వబడ్డాయి. Merrill C.Tenney వంటి రచయితలు తన ఏలుబడి కాలాన్ని క్రీ.శ.37–44గా గుర్తిస్తారు. *New Testament Survey* (Grand Rapid, Mich.: Wm. B. Eerdmans Publishing.,Co., 1985); Robert Gundry, *A Survey of the New Testament* (Grand Rapids, Mich.: Zondervan, 1970); and Robert Gromacki, *New Testament Survey* (Grand Rapids, Mich.; Baker Book House, 1974). [3]క్రీ.శ. 66లో రోముకు విరోధంగా యూదులు యుద్ధానికి లేచారు. దానితో జనరల్ సైన్యాధిపతిగా ఉన్న టైటస్ యెరూషలేము మీదికి తన సైన్యాలను నడిపించి పట్టణాన్ని క్రీ.శ.70లో నాశనం చేశాడు.